


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

సోమవారం 28, జూలై 2025 పేజీలు - 8


# షెడ్యూల్డ్ కులాలు, తెగలు, అల్పసంఖ్యాక వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తా

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సంక్షేమ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్






**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

దేవరకొండ నియోజకవర్గంలో షెడ్యూల్డ్ కులాలు, తెగలు, అల్పసంఖ్యాక వర్గాల ప్రజల సంక్షేమానికి తననవంతుగా ఎక్కువ నిధులు అందించి సహకరిస్తానని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సంక్షేమ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఆదివారం అయన నల్గొండ జిల్లా, దేవరకొండ నియోజకవర్గం, చందంపేట మండలం, పోలేపల్లిలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. దేవరకొండ నియోజకవర్గంలో శాసన సభ్యులు కోరిన విధంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, రోడ్ల అభివృద్ధి, ఎస్సి, ఎస్టి సబ్ ప్లాన్ నిధులు కేటాయించి తన వంతు సహకారాన్ని అందిస్తానని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, అలాంటిది తమ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతున్నదని, అంతేకాక ధనవంతులతో సమానంగా సన్న బియ్యం ఇస్తున్నామని, 5 లక్షల రూపాయలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, ఉచిత బస్సు ప్రయాణం, 60 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అమలు చేసిన ఘనత తమదేనని అన్నారు. తమ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణతో పాటు, 42 శాతం బీసీ రిజర్వేషన్‌కు సిఫారసు చేయడం జరిగిందని, ఎక్కడా లేని విధంగా కులగణన చేశామని, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అమలు చేస్తున్న కార్యక్రమాలు పేదలకే చేరాలని తెలిపారు. తన మంత్రిత్వ శాఖల ద్వారా తప్పనిసరిగా దేవరకొండకు ఎక్కువ నిధులను ఇచ్చేందుకు కృషి చేస్తానని మంత్రి పునరుద్ఘాటించారు. స్థానిక శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, అందులో భాగంగానే దేవరకొండ నియోజకవర్గంలో ఇప్పటివరకు కొత్తగా 11736 కొత్త రేషన్ కార్డులను ఇవ్వడం జరిగిందని, అంతేకాక రేషన్ కార్డులలో 15837 మందిని సభ్యులుగా చేర్చి వారందరికీ సన్న బియ్యాన్ని ఇవ్వనున్నామని చెప్పారు. ప్రతి ప్రభుత్వ పథకాన్ని పొందేందుకు రేషన్ కార్డు అవసరమని, గత పది సంవత్సరాలలో ప్రభుత్వం రేషన్ కార్డులివ్వనందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రూపాయల రైతు భరోసాని ఇచ్చిందని, రుణమాఫీలో భాగంగా దేవరకొండ నియోజకవర్గంలో 360 కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, అర్హులైన ప్రతి ఒక్కరికి సన్న బియ్యమిస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన ఎస్ఎల్బీసీ, డిండి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఇతర నియోజక వర్గాలతో సమానంగా

మిగతా 3లో

# జిల్లాలో... ఊపిరి పోసిన వర్షాలు...!

### - పత్తి, వరి పంటలను ఆదుకున్న వర్షాలతో భారీ ఊరట

### - ఇంకా నమోదు కానీ సాధారణ వర్షపాతం

### - వరుసగా భారీ వర్షాలు కురిస్తేనే ఖరీఫ్ గట్టెక్కేది



**నల్గొండ జిల్లా బ్యూరో**

జిల్లాలో మూడు రోజులుగా కురిసిన ఓ మోస్తరు వర్షాలు పత్తి, వరి పంటలకు ఊపిరి పోశాయి. జిల్లాలో మూడు రోజులు వర్షాలు కురిసి నప్పటికీ పెద్ద వర్షాలు పడనేలేదు. జిల్లాలో ఏ ఒక్క కుంట, చెరువు నిండలేదు. ఆలస్యంగా నైనా కురిసిన వర్షాలతో పంటలకు ప్రాణం వచ్చిం ది. ఇప్పటికీ ఇంకా సాధారణ వర్షపాతం నమోదు కాలేదు. సాగునీటి గండం గట్టెక్కనే లేదు. మూడు రోజులు కూర్చున్న చిన్నపాటి వర్షాలకు మాత్రం రైతాంగానికి కొంత ఊరట కల్పించింది. ఎండ వేడిమితో సతమతమైన జనాలకు ఉపశమనం మాత్రం కలిగింది. నెల రోజులకు పైగా వర్షాల కోసం రైతులు ఎదురు చూశారు. సీజన్ ఆరంభమై నెల రోజులు దాటుతున్నప్పటికీ వర్షాలు లేకపోవడంతో పత్తి పంట వేసిన రైతన్నలు, వరి నారు మల్లు పోసుకున్న రైతులు ఆందోళనకు గురయ్యారు. బోర్ బావుల కింద మాత్రమే రైతులు సాగు చేశారు. బోరు బావుల్లో కూడా నీరు లేకపోవడంతో బోర్లు పెద్దగా పోయకపోవడంతో అన్నదాతలు వర్షాధారంపైనే ఆధారపడ్డారు. జిల్లాలో ఒక్క మూసి ప్రాజెక్టు ఎగువన కురుస్తున్న వర్షానికి 643 అడుగులుగా ఉన్న మూసికి ఎగువ నుంచి వచ్చే ఇంట్లో ఉండడంతో 645 అడుగుల గరిష్ట నీటిమట్టడానికి చేరింది. దీంతో అప్రమత్తమైన అధికారులు మూడు, 8 నెంబర్ గల క్రస్ట్ గేట్లను అడుగు మేర ఎత్తి 1.340 కీసకల నీటిని దిగువకు విడుదల చేశారు. అదేవిధంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నీటుగాక నిలకడగా సాగుతుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 580 అడుగులకు చేరినట్లు సమాచారం. ఎక్కువగా జిల్లా రైతాంగం సాగర్ తాయకట్టుపైనే ఎక్కువగా ఆధారపడి ఉన్నారు. ప్రస్తుతం కురిసిన వర్షాలకు బోరు బావుల్లో ఉన్న నీటితో అక్కడక్కడ జిల్లాలో వరి నాట్లు వేశారు. ఇంకా రైతులు భారీ వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. భారీ వర్షాలు కురిసి కుంటలు చెరువులు నిండితేనే తమ వ్యవసాయ బోర్లలో నీరు సమృద్ధిగా ఉంటుందని లేకపోతే ఖరీఫ్‌లో వ్యవసాయ సాగు ఇబ్బందిగా మారే పరిస్థితిలు దాపురిస్తాయని రైతులు పేర్కొంటున్నారు. పత్తి పంటలకు ఈ మూడు రోజుల కురిసిన మోస్తారు వర్షాలకు మాత్రం ఊపిరి పోసినట్లయింది. వ్యవసాయ రంగానికి పెద్ద వర్షాలు వచ్చి కుంటలు చెరువులు నిండితే తప్ప సాగు మొనగాడ ప్రశ్నార్థకంగా మిగులుతుందని పలువురు రైతులు పేర్కొంటున్నారు. ఈ సీజన్ కు సరిపడా వర్షాలు పెద్దవి రాలేదని బోర్లు సక్రమంగా పోయడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా వరుణదేవుడు కరుణించి పెద్ద మోస్తారు వర్షాలు వస్తే తప్ప కుంటలు చెరువులు నిండే పరిస్థితులు లేవు.

# పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించిన కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : గ్రామ పాలన అధికారి, లైసెన్సెడ్ సర్వేయర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు. ఆదివారం నిర్వహించిన గ్రామ పాలన అధికారులు, లైసెన్స్ సర్వేయర్ల నియామకం కోసం భువనగిరి జిల్లా కేంద్రంలోని (వెన్నల కాలేజీ ఆవరణలో గల) భువనగిరి కాలేజీ అఫ్ ఎడ్యుకేషన్, అనంతారంలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. అభ్యర్థుల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు కొనసాగిన గ్రామ పాలన అధికారి పరీక్షకు 37 మంది అభ్యర్థులకు గాను, 34 మంది హాజరయ్యారని, 3 మంది గైర్హాజరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ఉదయం సెషన్‌లో 10.00 గంటల నుండి

మిగతా 3లో



## ఎల్లమ్మ ఆలయం వద్ద కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో

# శ్రావణ తొలి బోనాలు



కనగల్, మేజర్‌న్యూస్ : మండలంలోని ధర్వేశిపురం స్టేజి వద్ద గల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారికి రాష్ట్ర కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో శ్రావణ తొలి బోనాలను వైభవంగా సమర్పించారు. మహిళలు పెద్ద ఎత్తున బోనం ఎత్తుకొని ఊరేగింపుగా తరలివచ్చారు. ఆలయ ప్రదక్షిణల అనంతరం ఇష్టదైవానికి నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించారు. రాష్ట్రంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండేలా కరుణించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కుమ్మరి సంఘం నడికుడి జయంతి, రాష్ట్ర కోశాధికారి ఆమంచి రామలింగం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం, బోనాల కమిటీ చైర్మన్ ఏడుకొండల సత్యవతి, వైస్ చైర్మన్లు రాధ వరకు బిక్షపతి, గంగాధర వెంకటేశ్వర్లు, రాచకొండ కిష్టయ్య, గంగాధర రామ్మూర్తి జిల్లా కోశాధికారి దశరథ, శ్రీనివాస్, ఆమంచి శరత్, బొడ్డుపల్లి లక్ష్మి, నీలకంఠ యాదయ్య, నరేందర్, బిక్షం, మంజుల, నీలకంఠం శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉంటే ఆలయ చైర్మన్ చీరేటి వెంకటరెడ్డి, ఆలయ ఈవో అంబటి నాగిరెడ్డి, అర్చక స్వాములు, ఆలయాలు ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

### బీసీ యువజన సంఘం

### రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించిన నేటికీ బీసీల రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం ఎందుకు స్పష్టమైన నిర్ణయం ఇవ్వడం లేదని ఆయన అన్నారు. జనాభాలో సగభాగమైన బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని పెద్ద ఎత్తున బీసీ లందరూ గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమాలు చేస్తున్న పరిస్థితులలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో, మంత్రివర్గ విస్తరణలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిన కూడా నేటికీ. బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం జీర్ణించుకోలేక పోతుందా అన్నారు. అగ్రవర్ణాలకు ఈ డబ్ల్యూ ఎస్ కోట లో రిజర్వేషన్లు కల్పించాలని ఎవరు ఉద్యమం చేయకున్నా అగ్రవర్ణాలలో పేదలని గుర్తించకుండా. రాత్రికి రాత్రి 10 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీలకు మాత్రం న్యాయంగా దక్కవలసినటువంటి రిజర్వేషన్లపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని ఆయన అన్నారు. బిజెపి పార్టీ బీసీలకు అనుకూలంగా ముందుకు సాగుతేనే తెలంగాణ రాష్ట్రంలో అయినా దేశంలో అయినా మనుగడ ఉంటుందని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే తెలంగాణ రాష్ట్రంలో బీసీల అందరం కూడా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తానికి సిద్ధమై ఉన్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బలహీన వర్గాలను ఓటు బ్యాంకుగానే చూడడం కాకుండా రాజకీయ దిశగా బడుగు వర్గాలను ముందుకు నడిపించే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంటుందని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్లపై త్వరలోనే బీసీలకు శుభవార్తల కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ఉండాలని ఆశిస్తున్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో దాసరాజు చేగోడీ మురళి యాదవ్, గంగాధర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పట్టణంలో సేవాదళ్ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ

**- పిట్టల బాలరాజు**



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశాలతో కార్యక్రమంయాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భువనగిరి పట్టణంలో 13వ వార్డులో సేవాదళ్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ నిర్వహించారు. రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ విజయాలు ప్రగతి పతం సకల జన హితం మన ప్రజా ప్రభుత్వం మన ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు యనమల రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుకుంటూ వస్తున్నాం 18 నెలల్లో రాష్ట్రంలో చేపట్టిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎత్తున ఉద్యోగ నియమాకాలు చేపట్టింది వివిధ శాఖల్లో 60 వేలు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది అని తెలిపారు. మహాలక్ష్మి పథకం మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు పెంపు, గృహజ్యోతి ఉచిత విద్యుత్, 50 నుంచి 200 వరకు 500కు గ్యాస్ సబ్సిడీ సిలిండర్, ఇందిరమ్మ ఇల్లు, ఇల్లు నిర్మించి పథకం ఐదు లక్షల వరకు రాజీవ్యువ వికాస్ ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీలు యువకులకు నిరుద్యోగులకు సబ్సిడీ రుణాలు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ రైతు బారత పథకం సన్నధాన్యానికి 500 బోనస్, ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా, రైతులకు ఉచిత విద్యుత్, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెట్టుబడి వెలువ ఎస్సీ వారికి వర్గీకరణ యంగ్ ఇండియా స్కూల్ యూనివర్సిటీ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల ఒకే క్యాంప్ ఆఫీస్‌లో ఉండేలా ప్రతి నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ పోలీస్ కుటుంబాల పిల్లలకు నాయనమైన విద్య అందించే యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ గురుకులాలు డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంపు ఫ్యూచర్ సిటీ రీజినల్ రింగ్ రోడ్ ఉస్మానియా యూనివర్సిటీ మెట్రో మూసి పునర్జీవ గాంధీ సరోవరం హైదరాబాద్ మురికినీటి మూసి నది ఉన్నది ప్రాజెక్టు ప్రభుత్వం చేపడుతుంది అని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో గాంధీ సరోవరం తీర్చిదిద్దుతుంది నిరుపేదలకు సన్న బియ్యం దేశంలో తొలిసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించింది ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా అందిస్తున్నారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ పట్టిష్ట కోసం కార్యకర్తలు స్థానిక సంస్థలు ఎన్నికలు రాబోతున్న సందర్భంగా ప్రజా ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ నాయకులు 13వ వార్డు ఇంచార్జ్ గుర్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీ గెలుపు కొరకు కృషి చేస్తానని అన్నారు. జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర మాట్లాడుతూ ఆ రోజుల్లో హిందుస్థాన్ సేవాదళ్ స్థాపించిన నాయకుడు డాక్టర్ ఎన్ఎస్ హార్డికర్ సేవాదళ్ బోర్డ్ ఏర్పాటు చేసినారు శిక్షణ కార్యక్రమాలు వాలంటరీ తయారు చేసి గ్రామ గ్రామాన బ్రిటిష్ వారిని తరిమికొట్టే విధివిధానాలు చేసినారు. కత్తి సాము కర్ర సామ్ మరెన్నో విద్యలు నేర్పించినారు అని అన్నారు. స్వతంత్ర పోరాటంలో హిందుస్థాన్ సేవాదళ్ స్థాపించిన నాయకుడు అలాగే కాంగ్రెస్ సేవాదళ్ పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సేవాదళ్ వీళ్లం చేసినారు. ఎంతో త్యాగదనుల పోరాటం రాబోయే రోజుల్లో మన మాజీఎఐ సిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ ప్రధాని చేయడం లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. రాబోయే రోజుల్లో యాదాద్రి జిల్లాలో అన్ని మండలాల్లో కమిటీలు వేసి బూతు స్థాయి గ్రామస్థాయి మండల టౌన్ సాయి నియామకంజరిపి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బోనగిరి జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు సోమ రవీందర్ రెడ్డి, బోనగిరి పట్టణ సేవాదళ్ అధ్యక్షులు డా కూర్ ప్రకాష్ మాట్లాడుతూ ఒకటి నుంచి 35 వార్డులలో ప్రతిలాస్ట్ చివరి ఆదివారం రోజు జండా ఆవిష్కరణ ఉంటుంది అని అన్నారు. జెండా నియమ నిబంధనలు బూతు స్థాయి కమిటీలు వేయడం జరుగుతుంది అని తెలిపారు. యువజన నాయకులు వస్తువుల సాయి బ్లాక్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బత్తిని జితేందర్, వేషాల రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వెన్న సీతారాం రెడ్డి జన్మదిన వేడుకలు

### విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ఆదివారం పిఏసిఎస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం మండల కేంద్రంలోని బీసీ బాలుర హాస్టల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు క్రీడ సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగందర్, మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం, మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాం రెడ్డి, చెన్ను శ్రీనివాస్ రెడ్డి, అనంతుల శ్రీను, రణపంగ సైదులు, నవీన్, బీసీ హాస్టల్ వార్డెన్ మౌనిక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఘనంగా కార్గిల్ విజయ్ దివస్

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో జమ్మూబి కాశ్మీర్ ప్రాంతంలోనీ “కార్గిల్” ప్రాంతాన్ని పాకిస్థాన్ అక్రమ చొరబాటు చేసిన చొరబాటు దారులతో జరిగిన యుద్ధాంలో 1999 జూలై 26 తేదీన భారత విజయం సాధించింది. భారత వీర జవాన్ల వీరోచిత పోరాటంలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన కెప్టెన్ జోగెంద్ర సింగ్ యాదవ్,కెప్టెన్ విక్రమ్ బాత్రో,లెఫ్టినెంట్ మనోజ్ కుమార్ పాండేలకు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు హిందీ బాషలో ఇచ్చిన స్పీచ్ అందరినీ ఆకట్టుకుంది కార్యక్రమం వీర జవాన్లకు మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించడంతో ముగిసింది. కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రదనోపాయయులు ఎన్.రవి, రాములు, ఆనంద భాస్కర్, విజయ కుమారి, రాజ్యలక్ష్మీ, పద్మ, కృష్ణయ్య, రవికుమార్‌లు పాల్గొన్నారు.



# కుక్కల దాడిలో గేదె దూడలు మృతి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆదివారం రోజు అర్థి శ్రీనివాస్ రెండు గేదె దూడలను వీధి కుక్కలు గాయపరిచి దూడలను స%శీ%పి వేసాయని బాదితుడు అత్తి శ్రీనివాస్ తెలిపాడు, గ్రామపంచాయతీ కార్యదర్శి పలుమార్లు చెప్పిన కూడా ఫలితం లేదని అన్నాడు. గ్రామ%శీ%లో గత నెల రోజులలో కొంతమంది వ్యక్తులను మీద ఏగబడి కరుస్తున్నాయని ప్రజలుతెలిపారు.ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శి వీధి కుక్కల నివారణకై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# యువతకు అబ్దుల్ కలాం ఆదర్శప్రాయుడు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మాజీ రాష్ట్రపతి,శాస్త్రవేత్త, మిస్సైల్ మెన్ ఏపీజే అబ్దుల్ కలాం నేటి యువతకు ఆదర్శప్రాయుడని ప్రముఖ సామాజికవేత్త జడి రాజు, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్, దాసరాజు జయరాజులు అన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆదివారం మిర్యాలగూడలోని మేరెడ్డి రాంచంద్రారెడ్డి గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలదండ వేసి మాట్లాడారు. ప్రపంచ మేధావిగా, మిస్సైల్ మెన్‌గా అనేక రకాల అత్యాధునిక టెక్నాలజీ కలిగిన ఆయుధాలను తయారు చేయించి దేశానికి అందించారని చెప్పారు. అబ్దుల్ కలాం నిత్య విద్యార్థిగా అనేక అంశాలు తెలుసుకొని యువతను సన్మార్గంలో నడిపించారని గుర్తు చేశారు.దేశవిదేశాలలో నూతన విధానాలు, ఆవిష్కరణలు చేసి యువత సర్వతోముఖాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి జక్క నాగేశ్వర్ రావ్ యాదవ్, బీసీ నాయకులు నేతినేతి వెంకన్న యాదవ్, శ్రీను నాయక్, దుర్గయ్య, అనిల్, సునీల్, సైదులు, రవి, శివ చరణ్ రెడ్డి, సతీష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించిన కలెక్టర్ హనుమంతరావు

(మొదటిపేజీ తరువాయి)

మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగిన పరీక్షకు 145 మంది అభ్యర్థులకు గాను 139 మంది హాజరయ్యారని, 6 మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ అభ్యర్థులకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరిగే పరీక్షను కూడా కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ అధికా రులకు సూచించారు. పోలీసు బందోబస్తుతో పాటు ఎలాంటి కాపీ జరుగకుండా పరీక్షను సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్‌తో పాటు రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ అధికారి జగన్మోహన్ ప్రసాద్, మధుసూదన్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, శ్యాంసుందర్, అధికారులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులాలు, తెగలు, అల్పసంఖ్యాక వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తా

(మొదటిపేజీ తరువాయి)

దేవరకొండను అభివృద్ధి చేస్తానని తెలిపారు. దేవరకొండ నియోజకవర్గానికి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల్లో ఎక్కువ నిధులు కేటాయించాలని, రహదారులు లేని తండాలకు రహదారులకు నిధులు మంజూరు చేయాలని, మైదాన ప్రాంతంలో ఐటిఏ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. శాసనమండలి సభ్యులు శంకరనాయక్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 1800 కోట్ల రూపాయలతో డిండి ప్రాజెక్టును చేపట్టడం జరిగిందని, గత ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, దేవరకొండ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని, భూ భారతి, బిసి కులగనన, చేపట్టామని, దేవరకొండ లాంటి వెనుక బడిన ప్రాంతం అభివృద్ధికి అందరూ సహకారం అందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ అని, అయితే చనిపోయిన వారి పేర్లను రేషన్ కార్డులో నుండి తొలగించే విధంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చెప్పాలని కోరారు. సన్న బియ్యం పంపిణీ విషయంలో చౌకధర దుకాణా డీలర్లు పారదర్శకంగా ఉండాలని, ఈ విషయంలో ఎలాంటి ఆరోపణ లున్న తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలతో కోరారు. అన్ని ప్రభుత్వ పథకాలు పొందేందుకు, ముఖ్యంగా హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని పొందేందుకు రేషన్ కార్డు తప్పనిసరి అని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 62155 కొత్త రేషన్ కార్డులు జారీ చేశామని, అంతేకాక 80201 మందిని రేషన్ కార్డులలో కొత్తగా సభ్యులుగా చేర్చడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, అటవీ భూముల సర్వే తదితరాల వల్ల భూ సమస్యలు తీరే అవకాశం ఉందని తెలిపారు. దేవరకొండ ఆర్‌డిఓ రమణరెడ్డి మాట్లాడారు. జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్ జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, సాంఘిక సంక్షేమ శాఖ డి డి శైలజ, మాజీ పిఏసిఎస్ చైర్మన్‌లు మార్కెట్ కమిటీ చైర్మన్ లు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సమాచార శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు వివిధ ప్రభుత్వ పథకాలపై ఇచ్చిన ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది.

# అధిక వడ్డీలు వసూళ్లు చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్‌లో అప్పులు ఇచ్చి వాటికి అధిక వడ్డీలు వసూళ్లు చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేష్ కోరారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో నరేష్ మాట్లాడుతూ గత కొంతకాలంగా అధిక వడ్డీలు వసూళ్లు చేస్తు ఉన్న పోలీస్ యంత్రాంగం చూస్తూ వదిలేస్తుందని, అధిక వడ్డీల భారంతో అనేక కుటుంబాలు రోడ్డు నా పడుతున్నాయని, వారి వేధింపులు తట్టుకోలేక మానసిక వేదనకు గురి అవుతూ అనారోగ్యల పాలు అవుతున్నారని, ఆర్థిక సమస్యలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, అనేక కుటుంబాలు విడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 5, 10, 15 రూపాయలు పాపపు వడ్డీలకు అలవాటు పడి లక్షలకు, కోట్లకు పడగెడుతున్న వారిపై సుమోటోగా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అప్పులు ఇచ్చిన వారి వేధింపులు తీవ్రస్థాయిలో ఉంటున్నాయని, బాధితుల అవసరాలను బట్టి 10, 15 రూపాయల వడ్డీ నిర్ణయిస్తు, ఖాళీ చెక్కులు, ప్రామిసరి నోట్లపై సంతకాలు తీసుకుంటారని తెలిపారు. ఒకవేళ వడ్డీ కొన్ని వాయిదాలు కట్టి, మరికొన్ని వాయిదాలు కట్టకపోయినట్లయితే పెనాల్టీతో వసూలు చేస్తున్నారని, వడ్డీతో ప్రతి నెల తిన్న, తినక పోయిన కట్టాల్సిందేనని, లేదంటే హామీగా ఇచ్చిన ఖాళీ చెక్కులపై అధిక మొత్తం వ్రాసుకొని కేసులు నమోదు చేయిస్తా అంటూ వేధింపులకు గురి చేస్తున్నారని వాపోయారు. సర్వం కోల్పోతున్న ఏ బాధితుడైన పోలిస్టేషన్‌కు వెళ్తే పట్టించుకోవడంలేదని, క్రింది స్థాయి పోలీస్‌లు బాధితులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వీరి పంచాయితీలు సెటిల్ మెంట్ చేయడానికి ఒక సైన్యాన్ని కూడా ఏర్పాటు చేసుకుంటారని, వారే సాక్షులు, పెద్దమనుషులని అన్నారు. మోత్కూర్ అనే తులసి వనంలో ఏరులై పారుతూ అనేక కుటుంబ వ్యవస్థలను ఛిద్రం చేస్తున్న ఇటువంటి క్రిమినల్ మాఫియా పై క్రిమినల్ కేసులు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. బాధితుల్లో సామాన్యులే కాకుండా వ్యాపార వేత్తలు, ఉద్యోగస్తులు కూడా ఉన్నారని తెలిపారు. ఇటువంటి మాఫియాను నివారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎం మహేష్, బాబా షరీఫ్, హరిబాబు, సిద్దు పాల్గొన్నారు.

# మంచినీటి వాటర్ ప్లాంట్ ప్రారంభం

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని ధర్మపురంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎగమాటి రాంరెడ్డి తన ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన మంచి నీటి వాటర్ ప్లాంట్ ను ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం మోత్కూరు పద్మశాలి కాలనీ సమీపాన ఉన్న మజీద్ ఆవరణంలో రేకుల షెడ్డు ను ప్రారంభించారు.గతంలో ధర్మపురం లో మంచినీటి సమస్య ఉందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డిని కలవగా, రాంరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి మసీదు రేకుల షెడ్డు కొరకు రెండు లక్షల 50 వేలు, వాటర్ ప్లాంట్ కొరకు ఒక లక్ష రూపాయలు అందించగా, వాటర్ ప్లాంట్ రూమ్ నిర్మాణానికి కాంగ్రెస్ నాయకుడు పల్లెర్ల వెంకన్న గుప్తా 75 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పైళ్ల నర్సిరెడ్డి, జినుకల కనకయ్య, కారుపోతుల వెంకన్న గౌడ్, మెంట నగేష్, మార్కెట్ డైరెక్టర్ ఎండి సమీర్,పురుగుల నర్సింహ,అంకర్ల రమేష్,వర్రే వెంకటయ్య,వర్రే మధు, నల్ల లింగయ్య, వర్రె వెంకటయ్య, వర్రె మధు, ఎండి ఖలీల్, ఎండి మున్నీర్ తదితరులు పాల్గొన్నారు.



# కమ్మ కులం పై నేతల వ్యాఖ్యలు దారుణం

### వేమూరి సురేష్, ప్రధాన కార్యదర్శి, కాకతీయ కమ్మ సేవా సమితి



కోదాడ, మేజర్‌న్యూస్ : కమ్మ కులం పై కేటీ ఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కోదాడ కాకతీయ కామ సేవా సమితి ప్రధాన కార్యదర్శి వేమూరి సురేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ సభ్యులు సి.యం.రమేష్ ప్రెస్‌మీట్‌లో కేటీఆర్ కమ్మ వారిని ఉద్దేశించి అన్నారని కొన్ని వ్యాఖ్యలను వెల్లడించారని కేటీ ఆర్ కమ్మ వారిని ఉద్దేశించి తప్పుగా మాట్లాడి ఉంటే భవిష్యత్తులో రాజకీ యంగా ఆ పార్టీకి నష్టం జరుగుతుందని అన్నారు. కమ్మ వారు వ్యాపార, వ్యవసాయ రంగాల ద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పిస్తూ దేశ, రాష్ట్ర అభివృద్ధిలో ఎంతో కీలక భూమిక పోషిస్తున్నారు అని, వివిధ సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా సమాజాభివృద్ధికి ఇతోధికంగా సహాయపడు తున్న విషయం మార్చారాన్ని ప్రశ్నించారు. కమ్మవారు వ్యాపారాలు చేసుకుంటూనే సమాజం లోని అన్ని వర్గాల ను కలుపుకుపోతూ ఎంతోకొంత సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. అలాంటి కమ్మ వారి పై మీ చౌకబారు మాటలు రాష్ట్ర వ్యాప్తంగా కమ్మ వారి ని ఎంతో బాధిం చాయి అని ఇకనైనా కేటీఆర్ వ్యవహార సరళి మార్చుకోవాలని సూచించారు. తెలంగాణలో కేటీఆర్ ఆంధ్రాలో జగన్ రెడ్డిలు ఒక కులాన్ని టార్గెట్ గా ఆ కులం వారి మనోభావాలను దెబ్బతీస్తున్నారని అన్నారు. ఒక ప్రజా ప్రతినిధి గా ఉన్న మీ నుంచి ఇలాంటి వ్యాఖ్యలు రావటం ఎంతో దుర దుష్టకరమని, సమాజం లో అన్ని వర్గాలను సమభావనతో చూడటం అలవర్చుకోవాలని అన్నారు. కమ్మ కులం పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### ప్రతి మండలాల్లో కాశయం జెండా ఎగర వేయాలి



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, ప్రతి మండలాల్లో కాశయం జెండా ఎగర వేసే దిశగా కార్యకర్తలు పని చేయాలని బీజెపి రాష్ట్ర నాయకుడు సుర్వి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల కార్యాశాల కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు వివరిస్తూ మండలంలో 10 ఎంపీటీసీ స్థానాల్లో ఎనిమిది, ఒక జడ్పిటిసి బిజెపి పార్టీ కైవసం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు యాట పెంటయ్య, జెడ్పిటిసి మండల కన్వీనర్ కొక్కొండ లక్ష్మీనారాయణ, రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి నరేంద్రనాయక్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, ఆకుల సైదులు, జిల్లా కౌన్సిల్ నెంబర్ చాంద్ పాషా, నాయకులు జక్కుల వెంకటేశం, శంకర్ నాయక్, భీమరి కుమార్, ఏడుముల ఆంజనేయులు, కందుకూరి చల్మయ్య, చిలుకూరి రమేష్, పాముల రామచంద్రం, గొర్ల రామచంద్రం, బోరెడ్డి పురుషోత్తంరెడ్డి, డొంకేన రాజు గౌడ్, గోనే కృష్ణ, మోత్కుపల్లి భిక్షపతి, చిలుకూరి రమేష్, పెండెం నరసింహులు, ఆకుల భాస్కర్, మహేష్, గాదె కృష్ణ, బత్తుల అనిల్ కుమార్, లాలూ నాయక్, కందుకూరి వేణు, మలోత్ సురేష్ నాయక్, ఇస్లావత్ వెంకటేష్ పాల్గొన్నారు.

# మాల మహానాడు అధ్యక్షుడిగా మాదరి బాలరాజు




గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండల మాల మహానాడు అధ్యక్షుడిగా మండలంలోని బొల్లారం గ్రామానికి చెందిన మాదరి బాల రాజు (ప్రిన్స్) ఎన్నికయ్యారు. ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలో జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బొప్పని నగేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి ఈ మేరకు మాదరి బాలరాజుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గుర్రంపోడు మండల మాల మహానాడు అధ్యక్షుడిగా ఎన్నికైన మాదరి బాలరాజు మాట్లాడుతూ మండలంలో మాలల సమస్యల పరిష్కారం కోసం తన వంతు శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మాల మహానాడు మండల ఉపాధ్యక్షుడిగా వల్కి ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గంటెల శంకర్, యువజన అధ్యక్షుడిగా ముడుసు పవన్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా యానక వేణు, నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన అధ్యక్షుడిగా గోగు నాగరాజు(టోనీ)లకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్,మాల మహానాడు జాతీయ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతపల్లి లింగమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు యనమల అనిల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు పెయ్యల గీత,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూతం అర్జున్, మాల మహానాడు సీనియర్ నాయకులు కామల్ల రాములు, కామల్ల లింగయ్య,మొసంగి మాజీ సర్పంచ్ యనమల్ల కృష్ణ ప్రసాద్, దేవదానం, భూతం ముత్యాలు, జంగాల పురుషోత్తం, కోరే సుధాకర్, మాదరి సునీల్, చింతపల్లి సత్యనారాయణ, గండమల్ల సాగర్ మండలంలోని మాల మహానాడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో నిత్యారాధనలు

## క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : పంచనారసింహులు కొలువై ఉన్న యాదాద్రి పుణ్యక్షేత్రంలో అదివారం భక్తజనుల ఆరాధనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. ఆదివారం సెలవురోజు కావడంతోయాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం నుంచే తమ కుటుంబ సభ్యులతో క్యూలైన్ల లో బారులు తీరిన భక్తులు.. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయ మాడవీధులు, కళ్యాణకట్ట, పుష్కరిణి, వ్రత మండపం, వాహనాల పార్కింగ్, ఘాట్ రోడ్డు పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ధర్మ దర్శనం. 3గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనం. గంటన్నర సమయం పడుతోంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్షేత్రాన్ని సందర్శించి హరి, హరులను దర్శించుకున్నారు. భక్తులు తమ కుటుంబీకులతో కొండ కింద లక్ష్మీ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, సంకల్పం చేపట్టారు. పలువురు తలనీలాలు సమర్పించారు. శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం వివిధ కైంకర్యాలలో 31,32,463 ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న హైకోర్టు జడ్జి జస్టిస్ టి.మాధవి దేవి వీరికి ఆలయ ఈవో వెంకట్రావు ఆధ్వర్యంలో దర్శనం ఏర్పాట్లు గావించి, వేద మండపంలో వేద పండితులు, వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేసి, లడ్డు ప్రసాదం అందజేశారు.

# చింతపల్లి సాయినాధుని సేవలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్

## సాయిని దర్శించుకోవడం తన అదృష్టం

### పూర్ణకుంభంతో స్వాగతం పలికిన చింతపల్లి సాయి సన్నిధి ట్రస్టు సభ్యులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : శ్రీ షిరిడి సాయినాధుని సేవలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్. దేవరకొండలో రేషన్ కార్డులు పంపిణీ చేయడానికి వెళుతున్న సందర్భంగా మార్గమధ్యంలో కొద్దిసేపు చింతపల్లిలో ఆగారు. ఈ సందర్భంగా చింతపల్లి సాయినాధుని దర్శించుకున్నారు. ఆదివారం చింతపల్లి సాయినాధుని దేవాలయంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విజిటర్స్ రిజిస్టర్‌లో ఈ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సుభిక్షంగా ఉండాలని కోరుతూ తన అభిప్రాయాన్ని, తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం చరవాణి ద్వారా ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి. ధనుంజయ్య తో మాట్లాడుతూ తాను గతంలో ఆలయాన్ని సందర్శించానని, మంత్రి పదవిని పొందిన తర్వాత సాయినాధుని దర్శించుకోవడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని, తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. తిరిగి మరోసారి తన కుమారుడిని తీసుకొని ఆలయాన్ని దర్శించుకుంటానని ఆయన అన్నారు. అదేవిధంగా తన నియోజకవర్గ కేంద్రమైన ధర్మపురి లో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకోవాలని చైర్మన్ ధనుంజయ్య ను ఆయన ఆహ్వానించారు. ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక పరిమళాలతో అలరారుతుందని మంత్రి తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు మంత్రి గారి కి స్వామివారి చిత్రపటాన్ని అందించి, శాలువాతో ఘనంగా సత్కరించి, ఆశీర్వాదం చేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సాయి సన్నిధి ట్రస్టు సభ్యులు పుల్లారెడ్డి, తడకమల్ల. శ్రీనివాస్ ,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# భువనగిరిలో ఆగస్టు 16న పెద్దమ్మ తల్లికి బోనాలు



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి మున్సిపల్ పరిధిలో ఈనెల 16న శ్రీ పెద్దమ్మ తల్లికి, 17న ఆయా వార్డులలో ఉన్న గ్రామ దేవతలకు బోనాలు సమర్పించాలని ముదిరాజ్ బోనాల ఉత్సవ కమిటీ నిర్ణయించింది. ఆదివారం స్థానిక కిసాన్ నగర్ లోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ సమీపంలో ముదిరాజ్ బోనాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వివిధ వార్డుల ముదిరాజ్ పెద్ద మనుషులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ పెద్ద మనుషులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో ముదిరాజు బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. భువనగిరి మున్సిపల్ పరిధిలోని వార్డులు, గ్రామాల వారు ఆగస్టు 16న పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. బోనాల సందర్భంగా పట్టణంలోని గ్రామదేవతల గుడుల వద్ద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య పనులను చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ను విజ్ఞప్తి చేశారు. ముదిరాజ్ కుల పెద్దల ఆధ్వర్యంలో బోనం పెద్దమ్మ తల్లికి శనివారం ఉదయం ఏడు గంటలకు సమర్పిస్తామని తెలిపారు. బోనాల సందర్భంగా బోనాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ అలంకరణ, భక్తులకు ఉచితంగా ప్రసాదం, మంచినీరు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 16న ప్రత్యేక పూజలుతో బోనాల సమర్పణ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముదిరాజులతోపాటు ఇతర ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు కొలుపుల వివేకానంద, పెంట నరసింహ, కుక్కదూగ సోమయ్య, గోర్రెంకల శివశంకర్, సాధు విజయకుమార్, గుర్రాల శివ నాగేందర్, బీస్కుంట్ల సత్యనారాయణ, ఎనబోయిన జహంగీర్, నీల శ్రీనివాస్, ఈర్ల వెంకటేష్, తుపాకుల సురేష్, శాగంటి నర్సింహా, మేడ బోయిన రాము, ఉడుత రమేష్, మంద బాబు, మంద నర్సింగ్ పాల్గొన్నారు.

# ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణ బీ.ఆర్.ఎస్.పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏ.పి.జే.అబ్దుల్ కలామ్ పదవ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ గాంధీపార్క్ లో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ మాట్లాడుతూ ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టాలను ఎదుర్కొని, పేపర్ బాయ్ గా పనిచేస్తూ కుటుంబానికి అండగా ఉంటూ పేదరికం పోవాలంటే చదువొక్కటే ఏకైక మార్గం అని భావించి పట్టుదలతో విద్యనభ్యసించి, ఉన్నత విద్యలో అనేక విజయాలు సాధించి ఒక శాస్త్రవేత్త ఉద్యోగం సంపాదించి, అంతరిక్షంలో అనేక రాకెట్లను విజయవంతంగా ప్రయోగించి, భారత కీర్తి పతాకాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి డాక్టర్ ఏపిజేఅబ్దుల్ కలామ్ అని ఆయన అన్నారు. అంతేకాక నేడు అణుశక్తిలో ప్రపంచ దేశాలలో భారత్ ను అగ్రగామిగా నిలబడడానికి కలామ్ చేసిన కృషి అభినందనీయం అని అన్నారు. అదేవిధంగా భారత రాష్ట్రపతిగా అనేక సేవలు గుర్తు చేశారు. డాక్టర్ అబ్దుల్ కలామ్ ఆశయ సాధన కోసం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంగిశెట్టి గోపాల్, కర్ల సుందర్ బాబు, మేదర లలిత, సంపెట ఉపేందర్ గౌడ్, షేక్ అబ్బుబకర్, షేక్ ఆరిఫ్, జానీ ఆర్ట్స్, చీమ శ్రీనివాసరావు, చలిగంటి వెంకట్, కర్ల నరసయ్య, మాదాల ఉపేందర్ యాదవ్, గంధం ఉపేందర్ యాదవ్, మహ్మద్ ఆసిఫ్, మువ్వ గోపాలకృష్ణ యాదవ్, గొర్రెముచ్చు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాశగోని లక్ష్మమ్మ మదార్ 4వ వర్ధంతి వేడుకలు





చింతపల్లి, మేజర్‌న్యూస్ : గోడకొండ్ల గ్రామానికి చెందిన స్వర్గీయ మాజీ సర్పంచ్ కాశిగోని లక్ష్మమ్మ మదార్ 4వ వర్ధంతి వేడుకలు కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు వారి కుమారుడు కాశగోని వెంకటయ్య, హేమలత, కాశగోని యాదయ్య, కాశగోని వరలక్ష్మి, వివిధ పార్టీల నాయకులు, మల్లోజు జగన్, విజయ్, చేపూరి శ్రీనివాస్, పులి రాజు, పోలేపల్లి నరేష్, తమ్ముడగొని శంకర్, బెదరకోట. భాస్కర్, కట్కూరు. నారాయణ, అంకం శ్రీనివాస్, కృష్ణయ్య, చంద్రయ్య, జంగయ్య, ఆర్కపెల్లి కృష్ణయ్య, మల్లయ్య, లాలు, శేఖర్, మహేందర్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ ః విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ అన్నారు. ఆదివారం నాగార్జునసాగర్ డ్యాం పరిసర ప్రాంతాలీలో సూర్యాపేట జిల్లా మద్దిరాల మండ లం గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ప్రభాకర్ పర్యాటకులను, విద్యార్థులను, యువత ను కలిసి కరపత్రాలు పంచుతూ మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దని కోరారు. జాతరలు,ఉత్సవాలు, పెళ్లి మండపాలలో సైతం మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తనదైన శైలిలో యువతకు సందేశాలు ఇచ్చారు. వారాంత సంతలలో రద్దీగా ఉండే ప్రాంతాల్లో సెలవురోజులలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.మద్యపానం, ధూమ పానం,ఆరోగ్యానికి హానికరం, నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు పంచుతూ చేతిలో మైక్ పట్టుకుని ఫ్లెక్సీతో విచిత్ర వేషధారణతో ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రభాకర్ చేపట్టిన కార్యక్రమాన్ని స్థానికులు, పర్యాటకులు ఆసక్తిగా తిలకించి వారి సందేశాలను కూడా తప్పకుండా పాటిస్తామని పలువురు యువకులు ప్రమాణం చేశారు. కాగా మాధ్య ద్రవ్యాలకు వ్యతిరేకంగా మత్తుభారిన పడి జీవితాలను నాశనం సర్వనాశనం చేసుకుంటున్న యువతకు సందేశాలతో కనువిప్పు కలిగిస్తూ మత్తు రహిత సమాజ స్థాపన కోసం తనవంతు కృషి చేస్తున్నానని ఆయన తెలిపారు.

# ఆలయ ఆహ్వాన పత్రిక గోడపత్రిక ఆవిష్కరణ

## శుక్రవారం భూమి పూజ, అన్నదానం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం ప్రశాంతపురి తండాలో నిర్మించ నున్న శ్రీ జగదాంబ మాత, శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయం భూమిపూజకు సంబంధించిన ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆగష్టు 15 (శుక్రవారం) ఉదయం 8:15 గంటలకు భూమిపూజ, అనంతరం అన్నదానం కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. గ్రామస్తులు, పరిసర గ్రామ ప్రజలు, బంధు మిత్రులు కుటుంబ సమేతంగా హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో కేతావత్ కిషన్ నాయక్, కేతావత్ సేవ్య నాయక్, మేగ్య నాయక్, పూర్య నాయక్, దేవానాయక్, గోవర్ధన్ నాయక్, రవీందర్ నాయక్, రామ్ చందర్ నాయక్ వాకిటి రాములు, జగన్ నాయక్, కిషన్ నాయక్, నర్సింహా, బాణావత్ లక్ష్మణ్ నాయక్, దూదల్ రాజ్ నాయక్, నవీన్, లచ్చిరాం, పాండు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# టూరిజం ఉద్యోగి మృతికి నివాళులు



నాగార్జునసాగర్,మేజర్‌న్యూస్ః పట్టణానికి చెందిన వట్టికోటి వెంకటేశ్వర్లు (49) తెలంగాణ పర్యాటకశాఖ ప్రధాన కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కాగా వెంకటేశ్వర్లు ఆదివారం అనారోగ్యంతో మృతి చెందడంతో పర్యాటకశాఖ జిల్లా అధికారి శివాజీ, సిబ్బంది వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఆగస్టు 3న జరిగే 29వ ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

అడ్డగూడూర్ మేజర్ న్యూస్ ః యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం ఎరుకల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు మానుపాటి అంజయ్య ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ ఎరుకల హక్కుల పోరాట సమితి 29వ ఆవిర్భావ సభ కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుల్తాన్ రామస్వామి, సలహాదారులు దేవసరి పెద్దలు, సభ్యులు మానుపాటి భిక్షం, కూతాటి అంజయ్య, సుల్తాన్ ఎల్లయ్య, కేతిరి వెంకన్న, దేవసరి ఎల్లయ్య, దేవసరి స్వామి, కూతాటి కృష్ణ, బెల్లంకొండ యాదయ్య, సుల్తాన్, మేడ ఉప్పలయ్య, శివాజీ, మహిళా కమిటీ అధ్యక్షురాలు సుల్తాన్ విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి మానుపాటి రజిత, సభ్యులు అనిత, మంగమ్మ, పద్మ, సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.



# మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బీజేపి నాయకులు



భువనగిరి, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్ (86వ బూత్) నివాసంలో దేశ ప్రధాని మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన భువనగిరి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ పట్నం రోజా, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పక్కీర్ రాజేందర్ రెడ్డి, పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షుడు తడూరి బల శంకర్, రావుల రామ, పాదం రమేష్, ఉదయగిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో సత్య గార్డెన్లో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆదివారం మండల కేంద్రంలో మాజీ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు మిర్యాల వెంకటేశ్వర్లు కుమారుని రిసెప్షన్ లో పాల్గొని ప్రభంజన్ జ్యోతిలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు దొంగరి యుగందర్, మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి, మాజీ సర్పంచులు పరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిట్టు నాగేశ్వరరావు, షేక్ షరీఫుద్దీన్, చెన్ను శ్రీనివాసరెడ్డి, నెమ్మది నగేష్, రవీందర్ నాయక్ రామినేని కృష్ణయ్య, అనంతుల శ్రీనివాస్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు మండల బిఆర్ఎస్ మండల మాజీ యూత్ అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు కేంద్రం నిధులు

## – బీజేపీ నాయకులు జాల మల్లేష్ యాదవ్

చౌటుప్పల్,మేజర్‌న్యూస్ః ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం తరుపునప్రధానమంత్రీ నరేంద్ర మోడీ ప్రతీ ఇల్లుకు 1.20వేల, 1.30 వేల రూ.ఇస్తున్నట్లు ఆదివారంబీజేపీ మండల నాయకులు జాల మల్లేష్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు.ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంమే 5లక్షలు ఇస్తున్నాట్లు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని అన్నారు. దీనిలో భాజప కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బులు ఉన్నట్లు ప్రజలు గమనించాలని కోరారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2025 జాబితాలో పొందుపరిచిన లబ్దిదారులు, ప్రస్తుతం ఇండ్ల నిర్మాణం కోసం 1.20 లక్షలు, 1.30 లక్షలు అందజేస్తున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో ఉచిత రేషన్, గ్రామ పంచాయతీ నిధులలో కూడా నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం నిధులు ఉన్నట్లు అన్నారు. .ఈ విషయాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలలోకి తీసుకెళ్లాలని బీజేపీ మండల నాయకులు జాల మల్లేష్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# స్వర్ణ గిరిలో సహస్ర నామార్చన సేవ



భువనగిరి, మేజర్‌న్యూస్ : విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. పవిత్ర శ్రావణమాసం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారికి నిత్యార్చనలు పూర్తి అయిన తర్వాత నవ కలశ పూర్వక పంచామృత అభిషేకం నిర్వహించినారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దీవెనలు అందుకున్నారు.

# స్పెషల్ డ్రైవ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణ పారిశుధ్యం కోసం పట్టణంలోని ప్రధాన రహదారిపై మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ పనులను పరిశీలించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బైక్ పై పట్టణంలోని పలుచోట్ల సందర్శించి పనులను పర్యవేక్షించి పారిశుధ్య కార్మికులతో మాట్లాడటం జరిగింది.

# సర్వేర్ల పరీక్ష ప్రశాంతం




***నల్గొండ జిల్లా బ్యూరో***

ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన గ్రామ పాలనాధికారులు, లైసెన్స్ సర్వేయర్ల పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా ఇన్చార్జి రెవెన్యూ అధికారి, నల్గొండ ఆర్‌డిఓ వై.అశోక్ రెడ్డి తెలిపారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలలో నిర్వహించిన ఈ రెండు పరీక్షల వివరాలను పర్యవేక్షించడం జరిగిందని, లైసెన్స్ సర్వేయర్ల పరీక్ష కు 378 మంది హాజరు కావలసి ఉండగా, 300 మంది హాజరయ్యారని, 78 మంది గైరాజరైనట్లు తెలిపారు. గ్రామ పాలనా అధికారుల పరీక్షకు 129 మందికి గాను 110 మంది హాజరుకాగా, 19 మంది గైర్హాజరయ్యారని, పరీక్షల సందర్భంగా ఏలాంటి సంఘటన చోటు చేసుకోలేదని, పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు.

# పని చేస్తున్నారు... కానీ పాలు తాగలేని పరిస్థితి...?

- ఉద్యోగం ఉంది కానీ జీతం లేదు...!
- ఉపాధి హామీ సిబ్బందికి 3 నెలలుగా జీతాలు లేక అవస్థలు
- ఇంటి ఖర్చులు ఎలా నిర్వహించూసుకోవాలని అవేదన..!
- వేతనాల కోసం ఆశగా ఎదురుచూస్తున్న ఉపాధి హామీ సిబ్బంది
- జీతాలు లేక ఇంట్లో మొహం చూపించలేకపోతున్నాం...!




మునుగోడు, మేజర్‌న్యూస్ : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం(ఎంజీఎన్ఆర్జిఎస్)లో పనిచేస్తున్న సిబ్బందికి నెలల తరబడి వేతనాలు అందక తీవ్ర అవస్థలు పడుతున్నారు. వేతనాలు రాకపోవడం తో వల్ల కుటుంబ పోషణ కష్టంగా మారిందనీ సిబ్బంది అవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్యూటీలు చేస్తున్నా, సమయానికి వేతనాలు రాకపోవడం వల్ల అప్పులు చేసి జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందనీ వాపోతున్నారు. ముఖ్యంగా క్షేత్ర సహాయకులు(ఎఫ్ఎ), టెక్నికల్ అసిస్టెంట్లు (టిఏ), ఏపీఓలు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ (ఈసి), కంప్యూటర్ ఆపరేటర్లు(సిఓ) వేతనాల కోసం ఎదురుచూస్తున్నారు."పని చేస్తున్నాం, కానీ పాలు తాగలేని పరిస్థితి ఏర్పడింది" అంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఉపాధి హామీలో పనిచేస్తున్న సిబ్బంది పరిస్థితి దయనీయంగా మారిందనీ అవస్థలు పడుతున్నారు. పనులు మాత్రం బారెడు కానీ వేతనాలు మాత్రం మూడు నెలలుగా రాకపోవడం వలన తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూన్నమని ఆరోపిస్తున్నారు. కుటుంబ పోషణ కష్టంగా మారడంతో పిల్లల చదువులు, వైద్యం, నిత్యావసర ఖర్చులకు డబ్బులు లేక అప్పుల్లో కూరుకుపోతున్నామని మండి పడుతున్నారు.పైగా పని ఒత్తిడిలోనూ, సకాలంలో వేతనం అందక అనేక మంది ఉద్యోగ భద్రతపై కూడా ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తుంది. "ఉద్యోగం ఉంది కానీ జీతం లేకా ప్రతి రోజు ఇంటి ఖర్చులు ఎలా నిర్వహించూసుకోవాలని బిక్కు బిక్కుమంటున్నారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వేలాది మంది సిబ్బంది మూడు నెలలుగా జీతాల కోసం కళ్లల్లో నిద్ర లేకుండా ఎదురు చూస్తున్నారు. "పని చేస్తే జీతం వస్తుందనే ఆశ ఇప్పుడు ఆ ఆశే కొండంతగా మారిందని వారు వాపోతున్నారు. ప్రతి రోజు విధుల్లో నిమగ్నమవుతూనే వేతనాల కోసం ఆశగా ఎదురుచూస్తున్న వారి పరిస్థితి అసహనకరంగా మారింది. ఆర్థికంగా ఆల్రెడి కష్టాల్లో ఉన్న వారు వేతనాలు ఆలస్యం కావడంతో అప్పులు చేయడం, వడ్డీలు చెల్లించడం, కుటుంబ అవసరాలు తీర్చడం కష్టంగా మారిందనీ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు."జీతాలు రాకపోవడంతో ఇంట్లో మొహం చూపించలేకపోతున్నామని ఉద్యోగం ఉంది కానీ ఖర్చులు తీరట్లేదు" అంటూ వారు ఆవేదన వెలిబుచ్చుతున్నారు. క్షేత్ర సహాయకులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఏపీఓలు, ఈసిలు, కంప్యూటర్ ఆపరేటర్లు పీకల్లోతు కష్టాల్లో పడ్డట్లు తెలుస్తుంది. ఇకనైనా సంబంధిత జిల్లా, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వేతనాల విడుదలకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ప్రతి నెల వేతనాలు వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే తీవ్ర ఆందోళనలు తప్పవని వారు హెచ్చుస్తున్నారు. ఇకపై ఇటువంటి పరిస్థితులు రాకుండా నెల నెలా జీతాలు సరైన సమయానికి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయి వేతనాలను విడుదల చేసి ఉపాధి హామీ సిబ్బందికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చండూర్, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పరిశుభ్రతలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రజలకు అవగాహన కల్పిస్తూ సీజన్ వ్యాధులు సమీపిస్తున్న వేళ చిన్నపిల్లలకు వృద్ధులు అనారోగ్య బారిన పడి ఇబ్బంది పడకుండా ముందస్తు అవగాహన కల్పిస్తున్న తరుణంలో చండూరు మున్సిపల్ కేంద్రంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మూడవ వార్డు లక్కినేని గూడెంలో డ్రైనేజీ, మంచి నీటి ట్యాంకుల వద్ద మురుగు నీరు చేరి దుర్వాసన మరియు దోమలు వ్యాపిస్తున్న కారణంగా బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలిసి పరిసరాలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ వర్షా కాలం సందర్భంగా మున్సిపల్ కేంద్రంలోని అన్ని మున్సిపల్ అధికారులు వార్డుల్లో తక్షణమే బ్లీచింగ్ చేసి, దోమల నివారణకు తగిన తీసుకోవాల్సిందిగా మున్సిపల్ కమినర్ తక్షణమే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, మండల అధ్యక్షులు పందుల సత్యం గౌడ్, ముదిగొండ అంజనేయులు, పట్టణ ప్రధానకార్యదర్శి భూతరాజు స్వామి,



కిసాన్ మోర్చ జిల్లా నాయకులు సామ వెంకట్ రెడ్డి, కారింగు శంకరయ్య, బూత్ అధ్యక్షులు కారింగు రాజు, నాయకులు చొప్పరి సత్తయ్య, పిట్ట ధర్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శుభకార్యానికి హాజరైన శాసనమండలి చైర్మన్ గుత్తా



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణంలోని బిఎన్ ఫంక్షన్ హాల్‌లో పాటి మాధవరెడ్డి షష్ఠి పూర్తి కార్యక్రమానికి హాజరై, శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోకల దేవదాసు, మారగోని ఆంజనేయులు గౌడ్, వనమా వెంకటేశ్వర్లు, పందిరి శ్రీనివాసులు, తెరేటపల్లి హనుమంతు, జడల చిన్న మల్లయ్య యాదవ్, ఎద్దులపురి కృష్ణ, ఎస్కే ఇబ్రహీం, ఏర్పుల పరమేశం తదితరులు పాల్గొన్నారు.